ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 15.03.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పెట్రోల్, డీజిల్ పై లీటర్ కు రెండు రూపాయలు తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.
2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేడు తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్నారు.
3. కన్హా శాంతివనంలో జరిగే గ్లోబల్ స్పిరిచ్యువాలిటీ మహోత్సవ్ ను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నేడు ప్రారంభిస్తారు.
4. ఇంగ్లండ్ లోని బర్మింగ్ హామ్ లో జరుగుతున్న ఆల్ ఇంగ్లండ్ ఓపెన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ లో భారత క్రీడాకారుడు లక్ష్య సేన్ పురుషుల సింగిల్స్ లో క్వార్టర్ ఫైనల్ చేరుకున్నారు.

----------

ఇంధన ధరలు

దేశవ్యాప్తంగా ఇంధన ధరలను తగ్గిస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించి వాహనదారులకు ఉపశమనం కలిగించింది. పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు 2 రూపాయాల చొప్పున తగ్గిస్తున్నట్లు వెల్లడించింది. చమురు మార్కెటింగ్ కంపెనీలు సవరించిన ఈ ధరలు ఈ ఉదయం 6గంటల నుంచి అమలులోకి వస్తాయని కేంద్ర పెట్రోలియం మంత్రిత్వశాఖ తెలిపింది. చమురు మార్కెటింగ్ కంపెనీలు పెట్రోల్, డీజిల్ ధరలను దేశవ్యాప్తంగా సవరిస్తున్నట్లు సమాచారం ఇచ్చాయని కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల మంత్రిత్వశాఖ శాఖ వెల్లడించింది. ఈ తగ్గింపు నిర్ణయం వినియోగదారులకు ఊరటనిస్తుందని, డీజిల్‌తో నడిచే 58 లక్షల గూడ్స్

వాహనాలు, ఆరు కోట్ల కార్లు, 27 కోట్ల ద్విచక్రవాహనాల నిర్వహణ ఖర్చులు తగ్గుతాయని పేర్కొంది. లీటర్ పెట్రోల్‌పై రెండు రూపాయలు తగ్గిస్తూ తీసుకున్న తాజా నిర్ణయంతో ఇకపై న్యూ ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర 94.72 రూపాయలు, ముంబయిలో 104.21 రూపాయాలు, కోల్‌కతాలో 103.94, చెన్నైలో 100.75 రూపాయలుగా ఉండనున్నాయి.

- ఎస్ ఎస్ డి

రాష్ట్రపతి:

కేంద్ర పర్యాటక శాఖ, శ్రీ రామచంద్ర మిషన్ సహకారంతో హైదరాబాద్ సమీపంలోని కాన్హా శాంతివనంలో నిర్వహిస్తున్న గ్లోబల్ స్పిరిచువాలిటీ మహోత్సవ్ 2024 కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూ నేడు ప్రారంభించనున్నారు. నాలుగు రోజుల ఈ కార్యక్రమంలో దేశవిదేశాలకు చెందిన పలువురు ఆధ్యాత్మిక గురువులు, మఠాధిపతులు, పీఠాధిపతులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. దేశంలోని ఆధ్యాత్మిక గురువులతో పాటూ, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గురువులనందరినీ ఒక వేదికపైకి తీసుకురావాటం ఈ ఉత్సవాల ముఖ్యోద్దేశ్యం. మనశ్శాంతి నుంచి విశ్వశాంతి వైపు బాటలు వేయడం ద్వారా.. ప్రపంచవ్యాప్తంగా ఓ సానుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటుచేయాలనే లక్ష్యం తో ప్రపంచంలోని అన్ని మతాల సారాన్ని ఒకచోట చేర్చి విశ్వశాంతి కోసం కృషి చేసేందుకు కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కాన్హా శాంతి వనంలో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. దాదాపు 300 కు పైగా ఆధ్యాత్మిక నాయకులు హాజరయ్యే ఈ కార్యక్రమంలో లక్షమందికి పైగా పాల్గొంటారని అంచనా. గొప్ప భారతీయ భావన - వసుధైవ కుటుంబంకం సందేశాన్ని ప్రతి వ్యక్తికీ హత్తుకునేలా అందించటానికి, మతాల సారాన్ని, అనుభవాలను, ఆధ్యాత్మిక, తాత్విక ఆలోచనల ద్వారా విశ్వ శాంతికి మార్గదర్శనం చేయటమే ఈ వేదిక ముఖ్య ఉద్దేశ్యం. 16 తేదీన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ పాల్గొననున్నారు. నిన్న సాయంత్రం ప్రముఖ గాయకుడు శంకర్ మహదేవన్, మ్యూజిక్ కన్సర్ట్ తో పాటు, సంగీత కళాకారుల ప్రదర్శనలు, ఆకట్టుకున్నాయి.

- ----MSL

**PM TELANGANA:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేడు తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్నారు. వచ్చే వారం రోజుల్లో రాష్ట్రంలో ఆయన మూడు చోట్ల సభలు, రోడ్ షోలు నిర్వహించనున్నారు. రేపు మల్కాజ్ గిరిలో ప్రధానమంత్రి మీర్జాలగూడ నుంచి మల్కాజ్‌గిరి వరకు రోడ్ షో నిర్వహిస్తారని BJP రాష్ట్ర నాయకులు తెలియజేశారు. ఎల్లుండి  నాగర్ కర్నూల్ లో బహిరంగసభలో ప్రసంగిస్తారని తెలిపారు. వచ్చే సోమవారం మరో విడత రాష్ట్రంలో పర్యటించి, జగిత్యాలలో జరిగే బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు. లోక్ సభ ఎన్నికల షెడ్యూలు వెలువడనున్న నేపథ్యంలో ప్రధానమంత్రి పది రోజుల వ్యవధిలో రెండుసార్లు రాష్ట్రంలో పర్యటిస్తూ ఉండటం ప్రాధాన్యతను  సంతరించుకుంది.

NSD

**PM SVANIDHI**

పీఎం-స్వానిధి పథకం వీధి వ్యాపారులకు ఆయువుపట్టుగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. లక్ష మంది వీధి వ్యాపారులకు పథకం కింద రుణాలు పంపిణీ చేస్తున్న సందర్భంగా ఢిల్లీలో లబ్ధిదారులను ఉద్దేశించి ఈరోజు నరేంద్రమోదీ మాట్లాడుతూ... కోవిడ్ సమయంలో ప్రజలు వీధి వ్యాపారుల శక్తిని చూశారని అన్నారు. ఈనాటి స్వనిధి మహోత్సవం నిత్యం చుట్టుపక్కల ఉండే వారికే అంకితమైందని, ఎవరు లేకుండా తమ జీవితాలను ఊహించుకోలేరని అన్నారు. సమాజానికి కృషి చేస్తున్న వీధి వ్యాపారులను, రోడ్డు పక్కన దుకాణదారులను ప్రధానమంత్రి అభినందించారు.

NSD

**CAA:**

పౌరసత్వ సవరణ చట్టం సిఏఏ అనేది పౌరసత్వ హక్కులను కల్పించేందుకు ఉద్దేశించిందని, ఎవరి నుంచి పౌరసత్వాన్ని వెనక్కి తీసుకునేందుకు ఉద్దేశించింది కాదని కేంద్ర హోం మంత్రి

అమిత్ షా అన్నారు. ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ నుంచి వచ్చిన హిందువులు, బౌద్ధులు, జైనులు, సిక్కులు, క్రైస్తవులు, పార్శీ శరణార్థులకు పౌరసత్వ హక్కులను సిఏఏ కల్పిస్తుందని ఒక వార్తా సంస్థకు  ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చెప్పారు. ఈ చట్ట నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరు సమాన హక్కులు పొందుతారని ఆయన అన్నారు. మాములు దేశ ప్రజల లాగానే వారు కూడా పౌరసత్వ జాబితాలో చేరడంతో పాటు పార్లమెంట్, శాసనసభ స్థానాలకు ఎన్నికల్లో పోటీ చేయవచ్చని పేర్కొన్నారు. జాతీయ పౌరుల రిజిష్టర్ ఎన్ఆర్సి కి ఈ చట్టంతో ఎటువంటి సంబంధం లేదన్నారు. ఈ చట్టంలో ఎవరి పౌరహక్కులను వెనక్కి తీసుకునేందుకు నిబంధనలు లేనందున దేశంలోని అల్ప సంఖ్యాక వర్గాలు ఈ విషయమై ఆందోళన చెందవలసిన అవసరం అమిత్ షా లేదన్నారు. పౌరసత్వానికి హక్కు ఉన్న ముస్లింలతో సహా ఆ తరహా ప్రతి ఒక్కరికి ఇంకా అవకాశాలు ఉన్నాయని కేంద్ర హోం మంత్రి తెలిపారు.

**NSD**

## ONE NATION-ONE ELECTION:

వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై మాజీ రాష్ట్రపతి రామ్ నాధ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ తన నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించింది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, 15వ ఆర్థిక సంఘం మాజీ చైర్మన్ ఎన్‌కే సింగ్ తదితరుల సమక్షంలో నివేదిక సమర్పించారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ పద్ధతి అనేది భావి భారతానికి అత్యంత ముఖ్యమని కేంద్ర న్యాయశాఖ తెలిపింది. ఏకకాల ఎన్నికలకు దారితీసే రెండు దశల విధానాన్ని ఉన్నత స్థాయి కమిటీ సిఫార్సు చేసిందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**మమతా బెనర్జీ గాయం**

తన నివాసంలో నేలపై పడిపోవడంతో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నుదుటికి గాయమైంది. దాంతో కోల్‌కతాలోని SSKM ఆసుపత్రి లో చేరిన మమతా బెనర్జీ అవసరమైన పరీక్షలు, చికిత్స చేసుకొని డిశ్చార్జ్ అయ్యారు. ఆసుపత్రి అధికార సమాచారం ప్రకారం ముఖ్యమంత్రికి CT స్కాన్, MRI చేయించి మెరుగైన చికిత్స కోసం అపోలో ఆసుపత్రి నుంచి స్పెషలిస్ట్ వైద్యుడిని కూడా పిలిపించారు. ప్రస్తుతం మమతా బెనర్జీ పరిస్థితి నిలకడగా ఉందని ఎస్ఎస్‌కెఎం ఆసుపత్రి అధిపతి డాక్టర్ మోనిమోయ్ బందోపాధ్యాయ తెలిపారు. ముఖ్యమంత్రిని ఆసుపత్రిలో చేరాలని సూచించామన్నారు. అయితే మమతా బెనర్జీ ఇంటికి వెళ్లడానికే ప్రాధాన్యతనిచ్చారని వెల్లడించారు. మమతా బెనర్జీ ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని, వైద్యులు ఈ రోజు ఆమె ఆరోగ్య పరిస్థితిని మళ్లీ తనిఖీ చేస్తారని తెలిపారు. కాగా, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోగ్యం బాగుండాలని, గాయం నుంచి త్వరగా కోలుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షించారు.

- ఎస్ ఎస్ డి

బ్యాడ్మింటన్

ఇంగ్లండ్ లోని బర్మింగ్ హామ్ లో జరుగుతున్న ఆల్ ఇంగ్లండ్ ఓపెన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ లో భారత క్రీడాకారుడు లక్ష్య సేన్ పురుషుల సింగిల్స్ లో క్వార్టర్ ఫైనల్ చేరుకున్నారు. నిన్న జరిగిన ప్రి క్వార్టర్ ఫైనల్లో లక్ష్య సేన్ 24-22 11-21 21-14తో డెన్మార్క్ కు చెంది ప్రపంచ 3వ ర్యాంకర్ అండర్స్ ఆంటోన్‌సెన్‌పై విజయాన్ని నమోదు చేశారు. అయితే, భారత అగ్ర షట్లర్ పీవీ సింధు మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో ఓడి ఈ టోర్నీలో ప్రయాణాన్ని ముగించారు. డబుల్ ఒలింపిక్ పతక విజేత సింధు 19-21, 11-21 తేడాతో ప్రపంచ నంబర్ 1 షట్లర్ కొరియాకు చెందిన యాన్ సే యంగ్ చేతిలో పరాజయం పాలయ్యారు. పురుషుల డబుల్స్ లో చిరాగ్ శెట్టి - సాత్విక్‌సాయిరాజ్ జోడీ 16-21, 15-21తో ఇండోనేషియా జోడీ బి మౌలానా- ఎంఎస్ ఫిక్రి చేతిలో ఓడిపోయింది. మహిళల డబుల్స్ ప్రీ క్వార్టర్ ఫైనల్లో

అశ్విని పొన్నప్ప-తనీషా క్రాస్టో జంట 21-11, 11-21, 11-21తో చైనాకు చెందిన జెంగ్ యు-జాంగ్ షుక్సియాన్ చేతిలో ఓడిపోయింది.

ఎన్ ఎస్ డి

PETROL DIESEL

Oil Marketing Companies (OMCs) have reduced the Petrol and Diesel Prices by two rupees per litre across the country. New prices would be effective from 6 AM tomorrow. Ministry of Petroleum and Natural Gas in a social media post said that reduction in petrol and diesel prices will boost consumer spending and reduce operating costs for over 58 lakh heavy goods vehicles running on diesel, 6 crore cars and 27 crore two-wheelers. With this, the petrol price in Delhi will now be 94 rupees and 72 paise per litre, in Mumbai, it will be 104 rupees 21 paise, in Kolkata 103 rupees and 94 paise while in Chennai, the new price of Petrol will be 100 rupees and 75 paise. The revised rate of Diesel in Delhi will be 87 rupees and 62 paise. In Mumbai, it will be 92 rupees and 15 paise, in Kolkata it will be 90 rupees and 76 paise and in Chennai , the price will be 92 rupees 34 paise.

Petroleum and Natural Gas Minister Hardeep Singh Puri said that by reducing the price of petrol and diesel by two rupees per litre, Prime Minister Narendra Modi has once again proved that the welfare and comfort of crores of countrymen is always his priority.

<><>Anand/2309 hrs

**PM SVANIDHI early**

Prime Minister Narendra Modi today said PM-Swanidhi scheme has proved to be a lifeline for street vendors. Addressing PM SVANidhi beneficiaries in Delhi while distributing loans under the scheme to one lakh street vendors, Mr Modi said people saw the power of street vendors during COVID. He said today's SVANidhi Mahotsav is dedicated to those who are always around and without whom people cannot imagine their lives. He congratulated the street vendors, and roadside shopkeepers for their

contributions to society.

## ONE NATION-ONE ELECTION

A High Level Committee today submitted its report on One Nation One Election to President Droupadi Murmu in New Delhi. The High-Level Committee constituted under the Chairmanship of former President Ram Nath Kovind submitted its report to President Droupadi Murmu. The Report was submitted in the presence of Union Home Minister Amit Shah, Law and Justice Minister Arjun Ram Meghwal, former Chairman of the 15th Finance Commission NK Singh and others.

According to the Law and Justice Ministry, One Nation One Election is core to Aspirational India. It said, report comprising of 18 thousand 626 pages is outcome of extensive consultations with stakeholders, experts and research of 191 days.

## REV. NT. ENGLAND OPEN BADMINTON

In All England Open Badminton Championships, Indian shuttler Lakshya Sen defeated Danish badminton player Anders Antonsen 24-22, 11-21, 21-14 in Men's Singles. **In Men's Doubles, Chirag Shetty and Satwiksairaj Rankireddy lost to Indonesian duo B Maulana and MS Fikri 16-21, 15-21.** In Women's Singles pre-quarterfinal match, star Indian shuttler PV Sindhu lost to An Se-young of South Korea in Women's Singles at the Utilita Arena in Birmingham today. South Korea's An Se-young won 21-19, 21-11. In other pre-quarterfinal fixtures this evening, women's doubles pair of Ashwini Ponnappa and Tanisha Crasto lost to Zheng Yu and Zhang Shuxian of China 21-11, 11-21, 11-21.

## AMIT SHAH-CAA

Union Home Minister Amit Shah has reiterated that Citizenship Amendment Act (CAA) is

a law to provide citizenship rights and it will not snatch away citizenship from anyone. In an interview to a news agency, Mr. Shah said, CAA will provide rights and citizenship to Hindus, Buddhists, Jains, Sikhs, Christians and Parsi refugees from Afghanistan, Bangladesh and Pakistan. He said, everyone will get equal rights under the provisions of Citizenship Amendment Act, CAA as they will now become citizens of India. He said, they will be added in the citizenship list like citizen of this country and they will be able to contest elections and become MP, MLA, CM and Minister. He clarified that the National Register of Citizens, NRC has nothing to do with the CAA.

The Union Minister said, there is no need for minorities to fear because there is no provision in CAA to take away anyone's citizenship.He said, the doors have not been closed for anyone and even Muslims also have the right to apply for citizenship. The Minister said, all those people who have entered India between 15th August 1947 and 31st December 2014 are welcome in this country.

**MAMATA INJURY**

West Bengal Chief Minister Mamata Banerjee, who suffered a serious injury on her forehead, was discharged from the SSKM hospital in Kolkata after necessary tests and treatment. The Chief Minister got injured after she fell on the ground at her residence. A CT scan and MRI were done by the hospital authority and a specialist doctor from Apollo Hospital was also called for her treatment. Dr Monimoy Bandopadhyay, head of SSKM hospital, said that the condition of Ms Mamata Banerjee is stable. He said that the Chief Minister was advised admission to the hospital but she preferred to go home. She continues to remain under medical supervision and doctors will again check her health condition tomorrow (March 15). Prime Minister Narendra Modi wished Chief Minister Banerjee best health and a quick recovery from the injury.

**REV. NT. ENGLAND OPEN BADMINTON**

In All England Open Badminton Championships, Indian shuttler Lakshya Sen defeated

Danish badminton player Anders Antonsen 24-22, 11-21, 21-14 in Men's Singles. **In Men's Doubles, Chirag Shetty and Satwiksairaj Rankireddy lost to Indonesian duo B Maulana and MS Fikri 16-21, 15-21.**

In Women's Singles pre-quarterfinal match, star Indian shuttler PV Sindhu lost to An Se-young of South Korea in Women's Singles at the Utilita Arena in Birmingham today. South Korea's An Se-young won 21-19, 21-11.

In other pre-quarterfinal fixtures this evening, women's doubles pair of Ashwini Ponnappa and Tanisha Crasto lost to Zheng Yu and Zhang Shuxian of China 21-11, 11-21, 11-21.

**<><><>AKS/NET/0057 HRS.**